నెత్తుటి రాజకీయం!

- కాంగ్రెస్ హయాంలో బీఆర్ఎస్ నాయకులపై దాడులు
- పాలమూరులో ఐదు నెలల్లో ఇద్దరి హత్య
- పలు జిల్లాల్లో భౌతిక దాడులు, బెదిరింపులు
- ఇలాంటివి సహించేదిలేదని హెచ్చరించిన బీఆర్ఎస్

హైదరాబాద్, మే 23 (నమస్తే తెలంగాణ): పాలమూరు జిల్లాలో కేవలం ఐదు నెలల్లో జరిగిన రెండు రాజకీయ హత్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ హత్యలే కాకుండా కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై జరుగుతున్న దాడులపై కూడా రాష్ట్రవ్యాప్తంగా చర్చ జరుగుతున్నది. మహబూబ్‌నగర్ జిల్లాలో హత్యకు గురైన ఇద్దరూ బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారే. ఈ హత్యలకు కాంగ్రెస్ నేతలే కారణమంటూ ఆరోపణలు గుప్పుమంటున్నాయి. తమ పార్టీ నాయకులపై దాడులకు పాల్పడటం, హత్య చేయడంపై బీఆర్ఎస్ తీవ్రంగా స్పందించింది. రాష్ట్రంలో రౌడీ రాజకీయాన్ని నడపాలన్న ఉద్దేశంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నట్టు జరుగుతున్న పరిణామాలే తేల్చిచెప్పుతున్నాయని మండిపడింది. బీఆర్ఎస్ క్యాడర్‌ను భయభ్రాంతులకు గురిచేసి తమవైపు తిప్పుకోవాలని కాంగ్రెస్ చూస్తున్నట్టు అర్థమవుతున్నదని ఆరోపించింది. బీఆర్ఎస్ లక్ష్యంగా పనిచేయాలని, ఈ పార్టీని బలహీనపర్చి పబ్బం గడుపుకోవాలని కాంగ్రెస్ ఆలోచిస్తున్నట్టు తాజా పరిణామాలను బట్టి అర్థమవుతున్నదని తెలిపింది. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని కొల్లాపూర్‌లో బీఆర్ఎస్‌లో చురుకైన కార్యకర్త మల్లేశ్ యాదవ్‌ను భూ తగాదాల ముసుగులో హతమార్చారని వెల్లడించింది. తన భర్త మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని మల్లేశ్ యాదవ్ భార్య పోలీసు ఉన్నతాధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని బీఆర్ఎస్ తెలిపింది. అంతేగాక తాజాగా గురువారం అదే జిల్లాలో మరో దారుణమైన సంఘటన చోటుచేసుకోవటం ద్వారా సర్కారు ఏ సంకేతాలు ఇస్తున్నదని ప్రశ్నించింది. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తే ఊరుకునేదిలేదని బీఆర్ఎస్ హెచ్చరించింది.

ఒకటా.. రెండా.. లెక్కలేనని దాడులు

- పెద్దపల్లి జిల్లాలో నాలుగు నెలల వ్యవధిలోనే సల్వాజీ మాధవరావుపై నాలుగుసార్లు హత్యాహత్యానికి పాల్పడిన ఉదంతం రాష్ట్రంలో సంచలనంగా మారింది. తనపై కాంగ్రెస్ నాయకులు హత్యాయత్నానికి పాల్పడ్డారని, తనను రక్షించాలని నెత్తురు మరకలతో పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కిన సల్వాజీ మాధవరావుపైనే పోలీసులు ఏకంగా అట్రాసిటీ కేసు నమోదు చేసి జైలు పాలు చేశారు.
- సూర్యాపేట జిల్లా అర్వనపల్లి మండలం కాసర్లపహాడ్‌కు చెందిన మెండె సురేశ్ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో జరుగుతున్న అక్రమాలను సోషల్‌మీడియా ద్వారా వెలుగులోకి తీసుకొచ్చినందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడికి పాల్పడ్డారు.
- ములుగు జిల్లాలో పట్టపగలే బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తపై కాంగ్రెస్ పార్టీ నాయకుడు కత్తులతో దాడికి దిగటం వంటి పరిణామాలు వరుసగా చోటుచేసుకుంటున్నాయి.
- కాంగ్రెస్ అక్రమాలు, దుష్ప్రచారాలపై సామాజిక మాధ్యమాల ద్వారా నిలదీసినందుకు బీఆర్ఎస్ పార్టీ యువనాయకుడు మన్నె క్రిశాంక్‌పై అక్రమ కేసు నమోదు చేసి జైలుకు పంపారు.
- జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు, బీఆర్ఎస్ పార్టీ మైనారిటీ సెల్ నాయకులపై కాంగ్రెస్ పార్టీ నేతలు శ్యాంసుందర్‌రెడ్డి దాడికి పాల్పడ్డారు.
- ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం పండితాపురంలో (గతనెల 9వ తేదీన) మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అనుచరులు మహేశ్ గౌడ్ సహా పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బీఆర్ఎస్ కొమ్మినేపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు చల్లా హరిపై విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డారు. అదే రోజు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దనియాకుల హన్మంతరావు కారును కాంగ్రెస్ పార్టీ నాయకులు ధ్వంసం చేశారు. అంతటితో ఆగకుండా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఇండ్లపై విచక్షణారహితంగా దాడులకు పాల్పడి భయభ్రాంతులు సృష్టించారు.
- గతనెల 10వ తేదీన నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దపల్లి మండలం జొన్నలబోగుడ గ్రామంలో మంత్రి జూపల్లి కృష్ణారావు అనుచరులు మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అనుచరులపై దాడులకు పాల్పడ్డారు.
- గతనెల 11వ తేదీన నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దపల్లి మండలం జొన్నలబోగుడ గ్రామంలో మంత్రి జూపల్లి కృష్ణారావు అనుచరులు బీఆర్ఎస్ నాయకులు రాత్లావత్ మంగమ్మ ఇంటిపై దాడికి పాల్పడ్డారు.
- ఈ సంవత్సరం ఫిబ్రవరి 13వ తేదీన బీఆర్ఎస్ పార్టీ చలో నల్లగొండ సభకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు సహా పలువురు కీలక నేతలు వెళ్తున్న బస్సును మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అనుచరులు ఆపేందుకు విఫలయత్నం చేశారు.
- మార్చి 13వ తేదీన హైదరాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ దేదీప్యారావుపై కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడికి పాల్పడ్డారు.
- జనవరి 17వ తేదీన వనపర్తి జిల్లాలో బీఆర్ఎస్ నాయకుడు తన వాహనానికి గులాబీ జెండా కట్టుకుంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు 'ఓడిపోయిన పార్టీ జెండా ఎందుకు కట్టుకున్నావు' అని బూతులు తిడుతూ దాడికి దిగారు.

హత్యకు జూపల్లిదే బాధ్యత

- మంత్రివర్గం నుంచి ఆయనను బర్తరఫ్ చేయాలి
- బీఆర్ఎస్ నేతలపై దాడులు జరుగుతుంటే పోలీసులు ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారు
- మా కార్యకర్తల సహనానికి పరీక్ష పెట్టొద్దు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వార్నింగ్

లక్ష్మీపల్లిలో శ్రీధర్‌రెడ్డి తల్లిని ఓదారుస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

శ్రీధర్‌రెడ్డి పార్థివదేహానికి నివాళులర్పిస్తున్న కేటీఆర్. చిత్రంలో శ్రీనివాస్‌గౌడ్, బీరం

వనపర్తి, మే 23 (నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ నేత శ్రీధర్‌రెడ్డిది రాజకీయ హత్యేనని, మంత్రి జూపల్లి దీనికి బాధ్యత వహించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. జూపల్లిని మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. గులాబీ పార్టీ శ్రేణులపై జరుగుతున్న దాడులు, హత్యలకు కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు రాష్ట్రంలో పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని, కార్యకర్తలను తామే రక్షించుకుంటామని పేర్కొన్నారు. హత్యకు గురైన బీఆర్ఎస్ నేత శ్రీధర్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. గడచిన ఐదు నెలల్లో ఎన్నో హత్యలు జరిగాయని తెలిపారు. రేవంత్‌రెడ్డి అసమర్థ పాలనకు ఇది నిదర్శనమని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కొల్లాపూర్ నియోజకవర్గంలో శ్రీధర్‌రెడ్డిది రెండో హత్య అని గుర్తుచేశారు. కొల్లాపూర్‌ను జ్యుడీషియల్ ప్రాంతంగా ప్రకటించాలని కోరారు. 80 ఏండ్లు పైబడిని శ్రీధర్‌రెడ్డి తండ్రి శేఖర్‌రెడ్డి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో హత్యలో మంత్రి జూపల్లి ప్రమేయం ఉందని పేర్కొన్నారని, అలా చెప్పడంతో పోలీసులు తనపై ఒత్తిడి తెస్తున్నారని ఆయన చెప్పడం చూస్తుంటే మనసు తరక్కుపోతున్నదని పేర్కొన్నారు. ప్రజాపాలన పేరుకేనని, అడుగడుగునా ప్రతీకార చర్యలు, హత్యలు జరుగుతుంటే ఎంతోకాలం చూస్తూ ఊరుకోబోమని తేల్చిచెప్పారు. తెలంగాణకు హత్యల సంస్కృతి సరికాదని, పదేండ్లు ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో ఆరు నెలలు కూడా దాటని రేవంత్ పాలన అరాచకాలకు కేరాఫ్‌గా మారిందని విమర్శించారు. సీఎంకు చిత్తశుద్ధి ఉంటే జరుగుతున్న హత్యలపై ప్రత్యేక జ్యుడీషియల్ టీంతో విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. హత్యలకు ఫుల్‌స్టాఫ్ పెట్టకుంటే వారి ఇండ్లను ముట్టడించడానికి వెనుకాడబోమని హెచ్చరించారు.

సీబీఐ విచారణ జరగాలి: బీరం, గువ్వల

బొడ్డు శ్రీధర్‌రెడ్డి హత్యపై సీబీఐ విచారణ చేపట్టాలని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ప్రభుత్వ పెద్దల హస్తం లేకుండా ఈ హత్య జరగలేదని, ఎవరిని కదలించినా సంకోచం లేకుండా ఈ విషయాన్ని చెబుతారని పేర్కొన్నారు. ముమ్మాటికీ రాజకీయ కుట్ర ద్వారానే ఈ హత్య జరిగిందని తెగేసి చెప్పారు. సమాచారం తెలిసిన వెంటనే వందల కిలోమీటర్ల దూరం నుంచి తమ నాయకుడు కేటీఆర్ తరలిరావడం బాధిత కుటుంబం, బీఆర్ఎస్ కార్యకర్తల్లో కొండంత ధైర్యాన్ని నింపిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాట్లాడుతూ హత్యా రాజకీయాలకు తెరలేపిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ప్రభుత్వం అండతోనే దాడులు, హత్యలు జరుగుతున్నాయని, ఇటీవలే తాము రాష్ట్ర పోలీసు అధికారులను కలిసి మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. దాడులకు ప్రతిదాడులు తమ సంస్కృతి కాదని, కాంగ్రెస్ బెదిరింపులకు భయపడబోమని తేల్చి చెప్పారు.

రాజకీయ ప్రేరేపిత హత్య: నిరంజన్‌రెడ్డి

వనపర్తి, మే 23 : బీఆర్ఎస్ నేత శ్రీధర్‌రెడ్డిది రాజకీయ ప్రేరేపిత హత్య అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఓ ప్రకటనలో ఆరోపించారు. హత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కొల్లాపూర్ నియోజకవర్గంలోని లక్ష్మీపల్లిలో బీఆర్ఎస్ మండల నేత శ్రీధర్‌రెడ్డి హత్యకు గురవడంతో తాను తీవ్ర దిగ్భ్రాంతికి గురైనట్లు పేర్కొన్నారు. ఐదు నెలల కాలంలోనే ఇద్దరు గులాబీ పార్టీ నాయకులు హత్యకు గురికావడడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తంచేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో పదేండ్ల కాలంలో ఒక్క హింసాత్మక చర్యగానీ, హత్యలు గానీ చోటు చేసుకోలేదని గుర్తు చేశారు. గతంలో ఎన్నికలు ముగిసిన తర్వాత ప్రజాస్వామ్యయుతంగా పాలన చేశామని గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలో రాజకీయ ద్వేషాలను వ్యక్తిగత ద్వేషాలుగా తీసుకొని దాడులకు తెగబడుతున్నదని ధ్వజమెత్తారు. గతంలో గంట్రావ్‌పల్లిలో మల్లేశ్ యాదవ్‌ను, బుధవారం శ్రీధర్‌రెడ్డిని గొడ్డళ్లతో నరికి చంపడం హేయమని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రజాస్వామ్యంలో హత్యలకు తావు లేదని, పార్టీ శ్రేణులు ధైర్యంగా ఉండాలని, ఆత్మస్థైర్యం కోల్పోవద్దని, అండగా ఉంటామని భరోసా కల్పించారు. శ్రీధర్‌రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. హత్య ఘటనపై సమగ్ర విచారణ చేసి అరెస్టు చేయాలని ఫోన్‌లో ఎస్పీని కోరినట్టు వివరించారు.

పాలమూరులో మరో రాజకీయ హత్య

మొదటిపేజీ తరువాయి...

అనుచరుడిగా గుర్తింపు పొందారు. బుధవారం రాత్రి కల్లంబొడ్డి వద్ద మంచంపై నిద్రించారు. అర్ధరాత్రి 12 గంటల సమయంలో విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. ఆ వెంటనే గుర్తు తెలియని వ్యక్తులు అక్కడకు చేరుకొని గొడ్డళ్లతో శ్రీధర్‌రెడ్డిపై దాడిచేసి దారుణంగా హత్యచేశారు. తెల్లవారుజామున 4 గంటలకే నిద్రలేచి ఇంటికివచ్చే కుమారుడు పొద్దెక్కినా రాకపోవడంతో అనుమానించిన తల్లిదండ్రులు ఇంటి పక్కన ఉండే వ్యక్తిని చూసి రమ్మని పంపించారు. అతడు కల్లంబొడ్డి వద్దకు వచ్చి చూసి నిర్ఘాంతపోయాడు. వెంటనే వెళ్లి శ్రీధర్‌రెడ్డి హత్యకు గురైనట్టు అతడి తల్లిదండ్రులకు చెప్పాడు. విషయం క్షణాల్లో పాకిపోవడంతో గ్రామంలో విషాదఛాయలు అలముకొన్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. డీఎస్పీ వెంకటేశ్వర్‌రావు, సీఐ నాగభూషణంరావు ఆధ్వర్యంలో డాగ్‌స్క్వాడ్ బృందాన్ని రప్పించారు. మృతదేహాన్ని వనపర్తి ప్రభుత్వ దావాఖానకు తరలించి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

వివాదరహితుడు

గ్రామంతోపాటు మండలంలోనూ శ్రీధర్‌రెడ్డి వివాద రహితుడిగా గుర్తింపు పొందారు. ఘర్షణలు, దౌర్జన్యాలకు దూరంగా ఉండేవాడని, అందరితో కలుపుగోలుగా ఉండేవాడని గ్రామస్థులు గుర్తుచేసుకున్నారు. ఉమ్మడి కుటుంబంలో తల్లిదండ్రులకు చేదోడువాదోడుగా ఉంటున్న శ్రీధర్‌రెడ్డి హత్యను గ్రామస్థులు జీర్ణించుకోలేకపోతున్నారు.

హర్షవర్ధన్‌రెడ్డి దిగ్భ్రాంతి

శ్రీధర్‌రెడ్డి హత్య సమాచారం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి, అభిలాష్‌రావుతో కలిసి హుటాహుటిన లక్ష్మీపల్లికి చేరుకున్నారు. శ్రీధర్‌రెడ్డి మృతదేహాన్ని చూసి కన్నీటి పర్యంతమయ్యారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. హత్యకు దారితీసిన పరిస్థితులను కుటుంబ సభ్యులు, ముఖ్య అనుచరుల ద్వారా తెలుసుకున్నారు. బీఆర్ఎస్ నాయకులు ధైర్యంగా ఉండాలని సూచించారు.

చిన్నంబావిలో ధర్నా

వనపర్తి జిల్లా దవాఖానలో పోస్టుమార్టం పూర్తయిన తర్వాత చిన్నంబావి మండలం కేంద్రంలోని వాల్మీకి చౌరస్తాలో శ్రీధర్‌రెడ్డి మృతదేహంతో బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు కొద్దిసేపు ధర్నా చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే బీరం, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, అభిలాష్‌రావు ధర్నాలో పాల్గొన్నారు. హత్య వెనకున్నది ఎవరైనా, ఎంత పెద్దవారైనా నిష్పక్షపాతంగా దర్యాప్తు చేపట్టి హంతకులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

4 కి.మీ. కాలినడకన కేటీఆర్

చిన్నంబావి మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకుల ధర్నా అనంతరం శ్రీధర్‌రెడ్డి మృతదేహంతోపాటు లక్ష్మీపల్లి వరకు దాదాపు 4 కిలోమీటర్లు ముఖ్య నాయకులు కాలినడకన చేరుకున్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యేలు బీరం హర్షవర్ధన్‌రెడ్డి, గువ్వల బాలరాజు, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, ముఖ్య నేతలు అభిలాష్‌రావు, క్రిశాంక్ తోపాటు పలువురు నాయకులు గ్రామం వరకు పాదయాత్రగా చేరుకున్నారు. శ్రీధర్‌రెడ్డి కుటుంబ సభ్యులు, అభిమానులు, గులాబీ పార్టీ నాయకులు దాదాపు 400 వరకు వీరిని అనుసరించారు. గ్రామానికి చేరుకున్నాక శ్రీధర్‌రెడ్డి కుటుంబ సభ్యులను కేటీఆర్ పరామర్శించి ధైర్యం చెప్పారు. మనోనిబ్బరంతో ఉండాలని ఓదార్చారు. ర్యాలీలో కాంగ్రెస్ డౌన్‌డౌన్, జూపల్లి డౌన్ డౌన్ అంటూ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేశారు.

అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు

శ్రీధర్‌రెడ్డి హత్యతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలు మిన్నంటాయి. సాయంత్రం అశ్రునయనాల మధ్య శ్రీధర్‌రెడ్డి అంత్యక్రియలు నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన శ్రేయోభిలాషులు, బీఆర్ఎస్ శ్రేణులు, గ్రామ, మండల ప్రజలు నివాళులర్పించారు. గతంలో కొల్లాపూర్ నియోజకవర్గంలో హత్యారాజకీయాలు లేవని, కాంగ్రెస్ వచ్చాకే ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో ఇలాంటి హత్యా ఘటనలు చిచ్చు రేపుతున్నాయని మండిపడుతున్నారు.

సీతక్క పర్యటనలో పోలీసుల జులుం

- ఆటోల అడ్డాలను ధ్వంసం చేసిన పోలీసులు
- విషయం తెలిసినా పట్టించుకోని మంత్రి సీతక్క

మంగపేట, మే 23: ములుగు జిల్లా మంగపేట మండలంలోని మల్లూరు లక్ష్మీనర్సింహస్వామి సాక్షిగా గురువారం జరిగిన మంత్రి సీతక్క పర్యటనలో పోలీసులు జులుం ప్రదర్శించారు. మంత్రి కాన్వాయ్‌కి ఆటోలు అడ్డంగా ఉన్నాయనే కారణంతో ఆటో ముందు అడ్డాలను ఎక్కడికక్కడ ధ్వంసం చేశారు. అడ్డాలు పగులగొట్టొద్దని అడ్డుపడేందుకు వెళ్లామనుకుంటే అడ్డంపై పడే దెబ్బ తమ ఒంటిపై పడుతుందనే భయంతో మిన్నకుండిపోయారు. వివరాల్లోకి వెళ్తే.. గురువారం పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క మల్లూరు లక్ష్మీనర్సింహస్వామి కల్యాణ మహోత్సవానికి హాజరయ్యారు. మంత్రి వచ్చే దారిలో రోడ్డు పక్కన భక్తులను తీసుకువచ్చిన ఆటోలు నిలిపి ఉన్నాయి. అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసులు ఆటోలను తీయాలని చెప్పకుండా మంత్రి కాన్వాయ్‌కి ఆటోలు అడ్డంగా ఉన్నాయనే కారణంతో లాఠీలతో ఆటోల అడ్డాలను ధ్వంసం చేశారు. పోలీసులు ఒక్కసారిగా దాడి చేయడంతో డ్రైవర్లు చేసేదేమీ లేక చూస్తూ ఉండిపోయారు. అడ్డాలు పగిలిపోవడంతో ఆటోను నడిపే వీలు లేక రోజంతా రోడ్డు పక్కనే ఉంచారు. విషయం తెలిసి కూడా మంత్రి సీతక్క పట్టించుకోకుండా తిరిగి వెళ్లిపోయారు. ఆటో డ్రైవర్లు తమ బాధను ఎవరికి చెప్పుకోలేక తెలియక మౌనంగా ఉండిపోయారు. పోలీసుల తీరుపై మల్లూరుకు వచ్చిన భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

అశాంతి, అసూయను అధిగమించాలి

బుద్ధుని సందేశం దేశానికి అవసరం బుద్ధపూర్ణిమ వేడుకల్లో రేవంత్

హైదరాబాద్, మే 23 (నమస్తే తెలంగాణ): సమాజంలో అశాంతి, అసూయను అధిగమించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. సికింద్రాబాద్ మహేంద్రహిల్స్‌లోని మహాబోధి బుద్ధ విహార్‌లో జరిగిన బుద్ధ పూర్ణిమ వేడుకల్లో రేవంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంయుక్త నిఖాయ నాలుగో నిఘంటువును ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ మహాబోధి బుద్ధ విహార్‌కు రావడం గొప్ప క్షేత్రాన్ని సందర్శించిన అనుభూతి కలిగిందని సంతోషం వ్యక్తంచేశారు. గౌతమ బుద్ధుడి బోధనలు అందిరికీ అవసరమని పేర్కొన్నారు. రాజ్యం, అధికారం ఉండీ వాటిని కాదని 29 ఏండ్ల వయసులోనే శాంతి కోసం బుద్ధుడు ఆలోచించాడని గుర్తుచేశారు. ప్రస్తుతం సమాజంలో స్పర్థలు, ఉద్వేగాలు పెరిగేలా వాతావరణం నెలకొని ఉన్నదని ఆవేదన వ్యక్తంచేశారు. బుద్ధుని సందేశం దేశానికి ఇప్పుడు ఎంతో అవసరమని తెలిపారు. రెండున్నర వేల సంవత్సరాలుగా బౌద్ధ సిద్ధాంతం నిలబడి ఉన్నదని చెప్పారు. ప్రతి పనిని ధ్యానంగా చేయాలన్న సూచనలో చాలా అర్థం ఉన్నదని, ఈ సూక్తి నుంచి ఎంతో స్ఫూర్తిని పొందినట్టు చెప్పారు. ఏ పని అయినా తాను ఎంతో ధ్యానంగా చేస్తానని తెలిపారు. ధ్యాన మందిరం కోసం స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ నుంచి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ధ్యాన మందిరం ఆధ్వర్యంలో పాఠశాలను నిర్వహించాలని కోరారు. తెలంగాణలో బుద్ధ బిక్షులకు తగిన గౌరవం ఉంటుందని పేర్కొన్నారు. మహాబోధి బుద్ధవిహార్‌కు ప్రభుత్వం సంపూర్ణంగా సహకరిస్తుందని రేవంత్ తెలిపారు.

సీఎం రేవంత్‌పై విచారణకు ఆదేశించండి

హైకోర్టులో బీజేపీ అత్యవసర వ్యాజ్యం ● రిజర్వేషన్ల రద్దు వ్యాఖ్యలపై ఫిర్యాదు

హైదరాబాద్, మే 23, నమస్తే తెలంగాణ: లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి 400 సీట్లు వస్తే రిజర్వేషన్లను రద్దు చేస్తుందంటూ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను తప్పుపడుతూ బీజేపీ హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. హైదరాబాద్‌లోని స్పెషల్ జేఎఫ్‌సీఎం కోర్టు వెంటనే విచారణ జరిపేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరింది. బీజేపీ అధికారంలోకి వస్తే దళితులకు, గిరిజనులకు, బలహీనవర్గాల రిజర్వేషన్లను రద్దు చేస్తుందని రేవంత్‌రెడ్డి తప్పుడు అభియోగాలు చేసి బీజేపీ ప్రతిష్ఠను దెబ్బతీశారంటూ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు కింది కోర్టులో ఫిర్యాదు చేశారు. ఇది ఈ నెల 22న విచారణకు వచ్చిందని, న్యాయవాది హాజరయ్యేందుకు వీలుగా విచారణను కొద్ది సమయం వాయిదా వేయాలని కోరితే, అందుకు నిరాకరించిన జడ్జి జూలై 6కు వాయిదా వేయడాన్ని పిటిషనర్ తప్పుబట్టారు. కింది కోర్టులో చేసిన ఫిర్యాదులో ఫిర్యాదుదారుడు సంబంధిత రికార్డులను సమర్పించేలా స్పెషల్ జేఎఫ్‌సీఎంను ఆదేశించాలని హైకోర్టును కోరారు. ఈ వ్యాజ్యాంపై హైకోర్టు విచారణ జరపనున్నది.

ఆర్టీసీ ఫేక్‌లోగో క్రియేట్ చేసిన వారిపై ఫిర్యాదు

హైదరాబాద్, మే 23 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్‌ఆర్టీసీ) ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ఫేక్ లోగోను క్రియేట్ చేసి సోషల్ మీడియాలో ప్రచారం చేసిన ఘటనపై హైదరాబాద్ కమిషనరేట్ చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌లో టీజీఎస్‌ఆర్టీసీ అధికారులు గురువారం ఫిర్యాదు చేశారు. కొణతం దిలీప్, హరీశ్‌రెడ్డి అనే వ్యక్తులపై ఐపీసీ 469,504, 505(1),(బీ)(సీ)తో పాటు ఐటీ యాక్ట్‌లోని 67 కింద పోలీసులు కేసు నమోదు చేశారు.

టీజీఎస్‌ఆర్టీసీకి కొత్త లోగో ఫైనల్ కాలేదు:సజ్జనార్

హైదరాబాద్, మే 23 (నమస్తే తెలంగాణ) : టీజీఎస్‌ఆర్టీసీ కొత్త లోగో విషయంలో సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ గురువారం ఎక్స్ వేదికగా స్పష్టం చేశారు. అధికారికంగా ఇప్పటివరకు కొత్త లోగోను సంస్థ విడుదల చేయలేదని చెప్పారు.

యాదగిరిగుట్టలో క్యూఆర్ కోడ్ టికెట్లు

యాదగిరిగుట్ట, మే 23: యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో తొలిసారిగా నగదు రహిత క్యూఆర్ బార్‌కోడ్ టికెట్ల విక్రయాలను అధికారులు అందుబాటులోకి తీసుకొచ్చారు. ప్రస్తుతం నగదు టికెట్లతోపాటు నగదు రహిత టికెట్లను విక్రయిస్తున్నారు. స్వామివారిని దర్శించుకునే భక్తులు క్యూఆర్ కోడ్‌తో కూడిన టికెట్‌ను కొనుగోలు చేసి వెళ్లాల్సి ఉంటుంది. అక్కడ అధికారులు సెల్‌ఫోన్, ట్యాబ్‌లలో స్కాన్ చేసిన అనంతరం ఆలయంలోకి అనుమతిస్తారు. గురువారం పీవోఎస్ మిషన్ల ద్వారా సుమారు 600 టికెట్లను ప్రయోగాత్మకంగా విక్రయించారు. మరి కొద్దిరోజుల్లో రూ.150 టికెట్లతోపాటు నిత్య తిరుకల్యాణం, సుదర్శన నారసింహ హోమం, అర్జిత పూజలు, లడ్డూప్రసాద విక్రయాలకు సైతం అమల్లోకి తీసుకురానున్నట్టు ఈవో భాస్కర్‌రావు తెలిపారు. దేవస్థాన వెబ్ పోర్టల్ yadadritemple.telangana.gov.in లో బుక్ చేసుకోవచ్చని తెలిపారు. దేవస్థానంలో అర్జిత పూజల్లో పాల్గొనే భక్తులు తప్పనిసరిగా సంప్రదాయ వస్త్రాలను ధరించాలని ఆలయ అనువంశికధర్మకర్త బీ నరసింహమూర్తి, ఈవో భాస్కర్‌రావు తెలిపారు.

దళితుడిపై ఎస్సై దాడి

- బూటు కాలితో తన్ని తెల్లకాగితంపై సంతకాలు!
- న్యాయం చేయాలని బాధితుడి వేడుకోలు
- ఏటూరునాగారంలో ఘటన

ములుగు, మే 23 (నమస్తే తెలంగాణ): డబ్బుల విషయంలో మధ్యవర్తిగా ఉన్న దళితుడిని ఎస్సై స్టేషన్‌కు పిలిపించి బూటుకాలితో తన్ని తెల్లకాగితంపై సంతకం చేయించిన ఘటన గురువారం ములుగు జిల్లా ఏటూరునాగారంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితుడు బోడ రామకృష్ణ కథనం ప్రకారం.. మంగపేట మండలానికి చెందిన బోడ రామకృష్ణ ఏటూరునాగారం, మంగపేట, వెంకటాపురం (నూగూరు) మండలాలకు కొరియర్ బాయ్‌గా పనిచేస్తున్నాడు. ఇతనితోపాటు దాస రాజ్‌కుమార్, పాపని రాజేశ్ కూడా పనిచేస్తున్నారు. రాజ్‌కుమార్.. రాజేశ్ వద్ద రూ.లక్ష అప్పుగా తీసుకున్నాడు. ఈ క్రమంలో బోడ రామకృష్ణ మధ్యవర్తిగా ఉన్నాడు. రాజ్‌కుమార్ డబ్బు ఇవ్వకపోవడంతో రాజేశ్ ఏటూరునాగారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. రామకృష్ణను ఎస్సై స్టేషన్‌కు పిలువగా ఆయన తనతండ్రితోపాటు భార్యను తీసుకెళ్ల